RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

శని వారం
11-11-2023
సంపుటి - 08,
సంచిక - 385
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# బిసిలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టే యత్నం



- లోపభూయిష్టంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్
- బీజేపీ ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్
- కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు
- విమర్శలు గుప్పించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నవంబర్ 10 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ లోపభూయిష్టంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి.. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ కుట్రచేస్తోందని ఆరోపించారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి తప్పుడు వాగ్దానాలు చేయడం కొత్తేమీ కాదని, గతంలోనూ చాలా సార్లు ఇలాంటి తప్పుడు వాగ్ధానాలు ఇచ్చిందని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అలా చేస్తే మైనారిటీలు ప్రత్యేక హోదా పోతుందని అన్నారు. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలని మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యి ఆటలాడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ముఖ్య నేతల సీట్లలో కాంగ్రెస్ పార్టీ వీక్ క్యాండిడేట్స్‌ను నిలబెట్టిందన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం ఏం చేసిందని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం కేవలం రూ.930 కోట్లు ఇస్తే.. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ముస్లింలు, బడుగు వర్గాల మధ్య చిచ్చు పెడుతోందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. మైనారిటీలను బీసీల్లో చేరుస్తామని కాంగ్రెస్ చేసిన ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ గతంలోనూ చాలాసార్లు తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. '2004 - 14 మధ్య కాంగ్రెస్ మైనారిటీల కోసం ఏం చేసింది. పదేళ్లలో కాంగ్రెస్ మైనారిటీల కోసం రూ.930 కోట్లు ఖర్చు చేస్తే,

4వ పేజీలో...

## ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల విచారణకు స్పెషల్ బెంచ్



**న్యూఢిల్లీ, నవంబర్ 10 (సమ సమాజం):** ప్రజాప్రతినిధులపై నమోదైన ఐదు వేలకు పైగా క్రిమినల్ కేసు లను త్వరగా పరిష్కరించేందుకు స్పెషల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టులను ఆదేశించిం ది. అరుదైన సందర్భాలు ఎదురైనప్పుడు తప్ప మిగతా ఏ సందర్భంలోనూ విచారణను ప్రత్యేక కో ర్టులు వాయిదా వేయకూడదని స్పష్టం చేసింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ అశ్వినీ ఉపాధ్యాయ్

4వ పేజీలో...

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజూ ఐటీ సోదాలు

- ఐటీ అధికారుల ప్రవర్తన సరిగా లేదు
- అధికారులు తనిఖీలు చేయాలి గానీ, బెదిరింపులు ఏంటీ పొంగులేటి
- ఐటీ అధికారులు పరిధిని దాటి వ్యవహరించటం దుర్మార్గం



**హైదరాబాద్, నవంబర్ 10 (సమ సమాజం):** మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజూ ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్

4వ పేజీలో...

## నారాయణ్‌ఖేడ్‌లో అభ్యర్థిని మార్పు చేసిన కాంగ్రెస్



**నారాయణ్‌ఖేడ్, నవంబర్ 10 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల గడువుకు కొన్ని గంటల ముందు నారాయణ్‌ఖేడ్‌లో అభ్యర్థిని మార్పు చేసింది. ముందుగా సురేష్‌కుమార్ షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టిన కాంగ్రెస్.. ఇవాళ

4వ పేజీలో...

## కామారెడ్డి భూములు కొల్లగొట్టే కుట్ర

- కెసిఆర్ అందుకే ఇక్కడి నుంచి పోటీ
- తెలంగాణ భవిష్యత్ కామారెడ్డి ప్రజల చేతుల్లో
- కెసిఆర్‌ను మోసాన్ని అడ్డుకునేందుకే పోటీ
- ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీను కొని నాపై ఆరోపణలా
- కామారెడ్డి కాంగ్రెస్ సభలో రేవంత్ ఆరోపణలు
- కర్నాటక సిఎం సిద్దరామయ్యతో కలసి నామినేషన్ దాఖలు

**కామారెడ్డి, నవంబర్ 10 (సమ సమాజం):** తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేది కామారెడ్డి ప్రజలేనని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్‌కు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా



4వ పేజీలో...

## ఖతార్‌లో ఎనిమిది మంది మరణశిక్షలపై భారత్ అప్పీల్



**న్యూ ఢిల్లీ, నవంబర్ 10 (సమ సమాజం):** తమ దేశంలో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలపై ఎనిమిది మంది మాజీ భారతీయ నావికాదళ అధికారులపై ఖతర్ దేశ న్యాయస్థానం విధించిన మర ణశిక్షపై అప్పీల్ చేశామని భారత్ వెల్లడించింది. సంబంధిత అంశాలను ఢిల్లీలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చీ వివరించారు. 'మంగళవారమే ఆ ఎనిమిది మందితో సంప్రదిం పులు జరిపే అవకాశం దోహా

4వ పేజీలో...

## కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన

- అధికారంలోకి రాగానే తెలంగాణలో కులగణన
- ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్ల ఖర్చు
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు
- గౌడన్నలకు వైన్‌షాపుల్లో 25శాతం కేటాయింపు
- ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులం ఏర్పాటు
- జనగమాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం
- బిసి డిక్లరేషన్ ప్రకటనలో సిద్దరామయ్య, రేవంత్, షబ్బీర్, కోదండరామ్



4వ పేజీలో...

## బీజేపీ పార్టీకి మరోషాక్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా





**మెదక్, నవంబర్ 10 (సమ సమాజం):** బీజేపి పార్టీకి మరోషాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. తాజాగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు జనార్ధన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం తన అనుచరులతో కలిసి మంత్రి కేటీఆర్

4వ పేజీలో...

## కెటిఆర్ షాడో సిఎంగా అధికారం చెలాయింపు

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఓడించాల్సిందే
- ఈ రెండు పార్టీలతో తెలంగాణకు నష్టం
- సిరిసిల్ల ప్రచారంలో బండి సంజయ్ పిలుపు

**సిరిసిల్ల, నవంబర్ 10 (సమ సమాజం):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రచారాన్ని ఉధృతం చేశారు. వివిధ ప్రాంతాల్లో ఆయన బిజెపి అభ్యర్ధులకు మద్దతుగా ప్రచారం చేపట్టారు. రాబోయేది బిజెపి ప్రభుత్వం అని, బిసి వ్యక్తి ముఖ్యమంత్రి కాబోతున్నారని అన్నారు. సిరిసిల్లలో మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై విమర్శలు గుప్పించారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్ధులు అవినీతిపరులని అంటూ విమర్శలు గుప్పించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మచ్చలేని బీసీ నాయకుడు సీఎం అవుతారు. కేటీఆర్... నిన్ను సీఎంగా ప్రకటించే దమ్ముందా మీ అయ్యకు. బీసీని సీఎం చేస్తామంటే గుణం ముఖ్యమని బీసీలను అవమానిస్తావా?.



4వ పేజీలో...

# నేను చెల్లని రూపాయి కాదు డాలర్ : తుమ్మల



ఖమ్మం, నవంబర్ 10 (సమ సమాజం): మంత్రి పువ్వాడ అజయ్‌కు కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు. "నేను చెల్లని రూపాయి కాదు డాలర్.....ఎక్కడైనా చెల్లుతా. డాలర్ కి ప్రపంచంలో ఏ దేశంలోనైనా విలువ. నీవు రద్దైన రెండు వేల నోటు నీ విలువ అది" అంటూ వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడైనా పోటీ చేస్తానని.. ఖమ్మంలో పువ్వాడపై గెలుపు తనదే అని ధీమా వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితంలో భూ కబ్జాలు, అక్రమ కేసులు పెట్టించడం చేయలేదన్నారు. ప్రముఖ డాక్టర్ల భూములు కబ్జా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రఘునాథపాలెం మండలంలో లంబాడ సోదరుల భూములు, గుట్టలు కబ్జా చేశారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. అరాచకం లేని ఖమ్మం కోసం, ప్రశాంతమైన ఖమ్మం కోసం, అన్ని వర్గాలు సంతోషంగా ఉండే ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఎన్నికల్లో ఏకమవుతున్న ఆంధ్రావాళ్లు

**పవన్ కళ్యాణ్, చంద్రబాబు కుట్రలను గమనించాలి**

**కెసిఆర్ అభివృద్ధికి ప్రజలంతా ఓటేయాలి: వేముల**



ఆర్మూర్, నవంబర్ 10 (సమ సమాజం): తెలంగాణలో ఎన్నికలు వచ్చాయంటే చాలు ఆంధ్రనాయకులంతా ఏకమైతారని, ఏవో కుట్రలు పన్నుతారని మంత్రి, బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఎవరేకమైనా సరే కేసీఆర్ ముందు నిలవలేరని స్పష్టం చేశారు. ఎవరెన్ని చెప్పినా తెలంగాణ ప్రజలు మోసపోయే స్థితిలో లేరని అన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చంద్రబాబు శిష్యుడని తెలిపారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఏకమై తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని, ఎవరూ ఆగం కావద్దని సూచించారు. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ బిడ్డలు తిప్పికొడుతారన్నారు.కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలు తప్పవని, ఆ పార్టీ మాయమాటలు నమ్మవద్దని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కర్ణాటకలో పది గంటల కరెంటు ఇస్తామన్న హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గెలిచాక 5 గంటలు కూడా సరిగ్గా ఇవ్వలేకపోతున్నదని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణలో మళ్లీ రైతులు రాత్రి పూట తోట కాడ నిద్ర పోయే రోజులు వస్తాయని గుర్తుచేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం రైతులకు విద్యుత్ సమస్యలను దూరం చేసిందన్నారు. వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రికి ఆయా గ్రామాల్లో నీరాజనం పలికారు. బోనాలు, వలగొడుగులు, నృత్యాలు చేస్తూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో వేముల మాట్లాడుతూ.. గిరిజనులకు పోడు పట్టాలను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే ఐదేండ్లలో పింఛన్ రూ.5 వేలకు, రైతుబంధు రూ.16 వేలకు పెంచుతామన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. కావాలంటే ఆ పార్టీలకు చెందిన సోదరులు కర్ణాటక, మహారాష్ట్రకు వెళ్లి చూసి రావాలని సూచించారు. కావాలంటే కారు, దారి ఖర్చులు తానే భరిస్తానని చెప్పారు. చూసి వచ్చిన వారు అంబేద్కర్ విగ్రహాల వద్ద వాస్తవాలు తెలుపాలని సూచించారు. రుణ మాఫీ సంపూర్ణంగా అమలవుతుందని.. అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. రూ.19 వేల కోట్లలో ఇప్పటికే రూ.13 వేల కోట్ల రుణ మాఫీ జరిగి పోయిందన్నారు. మిగతాది కూడా ఆగే ప్రసక్తే లేదని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా పింఛన్ రూ.5 వేలకు, రైతు బంధు రూ.16 వేలకు పెరుగక పోతే వచ్చే ఎన్నికల్లో తనను గ్రామాల్లోకి రానీయకండని అన్నారు. నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టానని, తన కన్నా ముందు పని చేసిన వారు ఇలా అభివృద్ధి ఎందుకు చేయలేకపోయారో ఆలోచించాలని కోరారు. అమిర్ నగర్ సర్పంచ్ తండా-అమిర్‌నగర్ మధ్య గట్టుపొడిచిన వాగు కాలువ పై తాను వచ్చాకే వంతెన మంజూరైనట్లు తెలిపారు. నర్సాపూర్‌లో ప్రచారం కొనసాగుతుండగా వర్షం కురవగా.. మంత్రి ప్రసంగాన్ని గ్రామస్తులు వానలోనే నిలబడి విన్నారు.

# అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్ర : మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, నవంబర్ 10 (సమ సమాజం): అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ.. అధికారం మీద యావ ఎక్కువ అని విమర్శించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకులు మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కర్ణాటకలో వ్యవసాయానికి 5 గంటల కరెంటు ఇస్తున్నామని ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంటున్నారని, మన రాష్ట్రంలో 24 గంటలపాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామన్నారు. రైతు బంధు సృష్టికర్త సీఎం కేసీఆర్ అని చెప్పారు. ఉమ్మడి పాలనలో నాడు కరువుతో ఉన్నామని, నేడు సస్యశ్యామలంగా మార్చుకున్నామని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే పదేండ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. నేడు అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ముందున్నదని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అద్భుతంగా ఉంది. కేసీఆర్ బీమాతో ప్రతి ఇంటికి ధీమా. రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామని చెప్పారు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు పెంచుకోబోతున్నామని వెల్లడించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10కి పది స్థానాలు బీఆర్ఎస్ గెలువబోతున్నదని చెప్పారు.

# కిరాణా షాపులే పంపకాల అడ్డాలు!



హైదరాబాద్, నవంబర్ 10 (సమ సమాజం): ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు వివిధ మార్గాలను వెతుకుతున్నాయి. ఓట్లను ఆకర్షించే పనిలో భాగంగా కుక్కర్లు, చీరలు తదితర తాయిలాలతోపాటు డబ్బు, మద్యం పంపిణీ చేయడంపై దృష్టి సారించాయి. అయితే నిఘా తీవ్రం కావడంతో వాటిని ఓటర్ల చెంతకు చేర్చడం వారికి సవాల్‌గా మారింది. ఈసారి ఎన్నికల్లో రూ.వేలల్లో నగదు పంపిణీకి సన్నాహాలు జరుగుతున్నట్లు ఇప్పటికే పెద్దఎత్తున ప్రచారం అవుతుండటంతో ఎన్నికల కమిషన్ ప్రతీ విషయాన్ని క్షుణ్నంగా పరిశీలిస్తోంది. బ్యాంకు లావాదేవీలతోపాటు పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే తదితర యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో జరిగే నగదు లావాదేవీలపైనా దృష్టి నిలిపింది. దాంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తాయిలాల పంపిణీకి కిరాణా దుకాణాలను అడ్డాగా ఎంచుకుంటున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. ముఖ్యంగా గ్రామాల్లోని కొందరు చిరు వ్యాపారులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. దుకాణాలకు సరకులు కొనేందుకు వచ్చే క్రమంలో వినియోగదారులకు డబ్బు ముట్టజెప్పేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే గ్రామాల్లోని చిరు వ్యాపారులపై ఓ కన్నేసి ఉంచాలని నిఘావర్గాలు భావిస్తున్నాయి.

# కేసీఆర్ వ్యతిరేక గొంతులన్నీ కాంగ్రెస్ గూటికి!

హైదరాబాద్, నవంబర్ 10 (సమ సమాజం): కేసీఆర్ వ్యతిరేక శక్తులను, వ్యక్తులను పూర్తిస్థాయిలో తన వైపు తిప్పుకోవటంలో కాంగ్రెసు పార్టీ చాలా వరకు సక్సెస్ అయినట్టే కనిపిస్తోంది. కేసీఆర్ ను ఆయన కుటుంబాన్ని ఆయన పాలనను దుమ్మెత్తిపోయగల సత్తా ఉన్న వారినందరిని తమ పార్టీలో చేర్చుకుంటోంది. లేదంటే, తమకు అనుకూలంగా పనిచేసేలా వారి మద్దతు తీసుకుంటోంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. భారతీయ జనతా పార్టీలోని వారు తప్ప.. కేసీఆర్ పట్ల ద్వేషంతో, ఆగ్రహంతో రగిలిపోయే ప్రతి నాయకుడు ఇవాళ కాంగ్రెస్ గూటికి చేరి ఆయన పతనాన్ని నిర్దేశిరచాలని ఆరాటపడుతున్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించి.. కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్రలు చేసిన షర్మిల ఎన్నికల వేళ కాంగ్రెసుకు అనుకూలంగా పనిచేస్తున్నారు. అసలు ఆమె తన పార్టీని కాంగ్రెసులోనే విలీనం చేయాలని అనుకున్నప్పటికీ.. ఆ ప్రయత్నాలు ఒక కొలిక్కి రాలేదు. ఏకంగా 119 స్థానాల్లో పోటీచేస్తానని ప్రకటించిన ఆమె.. పూర్తిగా ఎన్నికలకు దూరంగా ఉండి కాంగ్రెసుకు మద్దతిస్తానని ప్రకటించేశారు. తెలంగాణ జనసమితి కూడా ఇప్పుడు అదే దశలో ఉంది. కేసీఆర్ మీద నిశిత విమర్శలు, సిద్ధాంతపరమైన విమర్శలు చేయగల ప్రొఫెసర్ కోదండరాం కూడా ఇప్పుడు కాంగ్రెస్ అమ్ముల పొదిలోనే ఉన్నారు. తాజాగా.. తీన్మార్ మల్లన్న కూడా కాంగ్రెస్ జట్టులో చేరారు. కేసీఆర్ మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడిపోతూ.. సోషల్ మీడియా పోస్టులు, యూట్యూబ్ చానెల్ ద్వారా ఎంతో పాపులర్ అయిన మల్లన్న మీద సర్కారు పెద్దస్థాయిలో కేసులతో విరుచుకుపడింది. కేసు మీద కేసు పెట్టింది. ఒక బెయిలు వస్తే.. వెంటనే రెండో కేసులో అరెస్టు చేస్తూ వేధించింది. ఈ వేధింపులు తాళలేక బిజెపిలో చేరిన మల్లన్న అక్కడ ఇమడలేకపోయారు. మధ్యలో సొంత పార్టీ అని కొంత హడావుడి చేశారు. చివరికి ఇప్పుడు టికెట్ల ఎంపిక పర్వం కూడా పూర్తయిన తర్వాత.. కాంగ్రెసు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు అటువైపు నుంచి ఏం హామీ లభించిందో మనకు తెలియదు గానీ.. ఈ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న తన తీవ్రమైన పదజాలపు విమర్శలతో కేసీఆర్, భారాసకు వ్యతిరేకంగా గళం వినిపిస్తారు. మొత్తానికి ఆరకమైన అందరినీ తమ పార్టీలోకి రాబడుతూ.. కాంగ్రెస్ ఎడ్వాంటేజీ తీసుకోవాలనే ప్రయత్నంలో ఉన్నట్టుగా కనిపిస్తోంది.

# కారు డ్రైవర్‌గా మారిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్, నవంబర్ 10 (సమ సమాజం): తమ పార్టీ అభ్యర్థితో నామినేషన్ వేయించేందు ఎమ్మెల్సీ కవిత కారు డ్రైవర్‌గా మారారు. రెండవ సెట్ నామినేషన్ వేసేందుకు ఎమ్మెల్సీ కవితతో కలిసి అంబాసిడర్ కారులో ఎమ్మెల్యే గణేష్ గుప్తా ర్యాలీగా బయలు దేరారు. కవిత స్వయంగా కారును నడిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. గణేష్ గుప్తా చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ పథకాల వల్ల గెలుపు ఖాయమన్నారు. మూడవసారి ముఖ్యమంత్రి అయ్యే రికార్డ్ కేసీఆర్‌కి దక్కుతుందని కవిత జోస్యం చెప్పారు. ప్రజల ఆదరణ ప్రేమ వల్ల గెలుపు ఖాయమన్నారు. నిజామాబాద్ నగరం ఆనాడు ఎట్లా ఉండేది?.. ఈ రోజు ఎలా అయిందనే ఆలోచన చేయాలన్నారు. ఇక్కడ కల్పించిన శాంతి భద్రత వాతావరణం వల్ల అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వచ్చాయన్నారు. 54 ఏళ్లు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ఎనాడూ నిజామాబాద్‌కు చేసిందేమీ లేదన్నారు. ఆరుసార్లు బీజేపీకి అవకాశం ఇచ్చిన నిజామాబాద్‌కు చేసింది ఏమీ లేదని.. కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కవిత విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఫెరారీ కార్లు

బెంగళూరు, నవంబర్ 10 (సమ సమాజం): బెంగళూరు మహానగరం ట్రాఫిక్‌కు పేరుగాంచింది. ఇక్కడ తక్కువ దూరం ప్రయాణించడానికి గంటల సమయం పడుతుంది. దీంతో ప్రజలు తమ ట్రాఫిక్ కష్టాలను సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అలా, బెంగళూరు ట్రాఫి క్‌కు సంబంధించిన వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో తాజాగా షేర్ అయింది. ఆ వీడియోలో ఎంతో విలాసవంతమైన ఫెరారీ సూపర్ కార్లు ట్రాఫిక్‌లో వరుస కట్టాయి. స్థానిక చర్చ్ స్ట్రీట్ బెల్ రోడ్‌లో సుదీర్ఘ ట్రాఫిక్ జామ్ మధ్య లో సుమారు 10కిపైగా ఫెరారీ కార్లు ఒకదాని వెనుక చిక్కుకుపోయాయి. కాగా, సిలికాన్ వ్యాలీ గా



పేరుగాంచిన బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజురోజుకూ నగరంలో ట్రాఫిక్ పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. ముఖ్యంగా ఉద్యోగులు, పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల బాధలు వర్ణనాతీతం.ప్రపంచం లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో రెండో స్థానంలో నిలిచిన బెంగళూరులో 2-3 కిలోమీటర్ల ప్రయాణానికి గంటల సమయం పడుతోంది. పని మీద బయటకు వెళ్లాలంటనే ట్రాఫిక్ బారులను చూసి పౌరులు బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు అద్దం పట్టే ఘటనలు ఇప్పటికే సోషల్ మీడియాలో అనేకం వెలుగులోకి వచ్చాయి. సుదీర్ఘ ట్రాఫిక్ జామ్‌ను తప్పించుకునేందుకు అనేకమంది నగర వాసులు మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను అనుసరిస్తున్నారు. నగరంలోని 95 శాతం మంది వాహనాల యజమానులు కూడా ఇదే చెబుతున్నారని ఇటీవలే స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

# తెలంగాణను ఇతరుల చేతుల్లో పెట్టవద్దు

**మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్, నవంబర్ 10 (సమ సమాజం): తెలంగాణను ఇతరుల చేతుల్లో పెట్టవద్దని, పొరపాటున వేరేవారికి అధికారం ఇస్తే రాష్ట్రం ఆగమాగమవుతుందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలంలో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంపద మీద ఆంధ్రా నేతల కన్ను పడిందని, కేసీఆర్ మళ్లీ రాకపోతే సంపదంతా వారు తీసుకువెళతారని ఆందోళన వ్యక్తం చేశారు. వెలుగులు విరజిమ్ముతున్న తెలంగాణను మళ్లీ గుడ్డి దీపంగా మార్చవద్దన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి.. కేసీఆర్‌కు పట్టం కట్టాలని గంగుల కమలాకర్ కోరారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో కరెంట్, నీళ్లు లేవని, ఫించన్ వచ్చేదికాదని గంగుల కమలాకర్ విమర్శించారు. ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని.. అందుకనే తెలంగాణ రావాలని కొట్లాడమని.. రాష్ట్రం వచ్చాక మన కరెంట్, నీళ్లు, నిధులు వస్తున్నాయని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు మాట్లాడుకుని హైదరాబాద్‌ను ఆంధ్రాలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. అసలు కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వస్తే మళ్లీ ఆంధ్రా పెత్తనం వస్తాదని.. తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకుందామని అన్నారు. తెలంగాణలో మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండాలని గంగుల కమలాకర్ వ్యాఖ్యానించారు.

# భూనిర్వాసితులకు బేడీలు వేయించి, కొట్టించిన వారికి ఓటు అడిగే హక్కు లేదు : పొన్నం



సిద్దిపేట, నవంబర్ 10 (సమ సమాజం): గౌరవెల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులకు బేడీలు వేయించి, కొట్టించిన ఎమ్మెల్యేకు ఓట్లు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్‌పై హుస్నాబాద్ అభివృద్ధి వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేశారు. హుస్నాబాద్‌లో అభివృద్ధి రంగంపై ధ్యాస లేదన్నారు. సెంటిమెంటుకేమో హుస్నాబాద్, అభివృద్ధికేమో సిద్దిపేట, గజ్వేల్ అని వ్యాఖ్యలు చేశారు. పది సంవత్సరాలలో స్థానికుడిగా ఓ టు హక్కు నమోదు చేసుకోని ఎమ్మెల్యే స్థానికుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. పార్లమెంటు సభ్యుడిగా చేసిన అభివృద్ధిపై తాను ఎప్ప టికైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. సిరిసిల్ల, వేములవాడ పరిణామాలను చూస్తే ఈ రాష్ట్రమంతా బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని అర్థమైపోతుందన్నారు. ఈ ఎన్నికలు సమదర్థుడికి అసమర్థుడికి మధ్య పోటీ అని పొన్నం ప్రభాకర్

# తొమ్మిది పిల్లలకు జన్మనిచ్చిన కుక్క..పండగ చేసిన యజమాని



లక్నో, నవంబర్ 10 (సమ సమాజం): ఉత్తరప్రదేశ్‌లో ఓ మహిళ తన పెంపుడు కుక్క తొమ్మిది పిల్లలకు జన్మనివ్వడంతో ఆనందంలో తేలిపోయింది. ఆ సంతోషంలో 400 మందికి విందు ఇచ్చింది. హామిర్‌పుర్‌లోని మేరాపుర్‌కు చెందిన రాజ్‌కాళి అనే మహిళ 'చట్నీ' అనే కుక్కను కొంతకాలంగా పెంచుకుంటోంది. ఆ కుక్క ఇటీవలే 9 పిల్లలకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో గ్రామస్థులు, బంధువు లకు రాజ్‌కాళి బుధవారం విందును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కుక్క పిల్లలను అందంగా అలకరించింది.

# ముంబైలో కారు బీభత్సం.. ముగ్గురు మృతి



ముబై, నవంబర్ 10 (సమ సమాజం): ముంబై నగరంలోని బాంద్రా ప్రాంతంలో ఓ కారు బీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి వర్లీ నుంచి బాంద్రా వైపు వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి టోల్ ఎ÷-లాజా వద్ద నిలిపిఉంచిన పలు కార్లను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు మరణించగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసు పత్రికి తరలించారు. సీ లింక్‌లో టోల్ ఎ÷-లాజాకు 100 మీటర్ల సమీపంలో వేగంగా దూసుకొచ్చిన ఇ న్నోవా కారు తొలుత మెర్సిడెస్ బెంజ్ కారును ఢీకొట్టింది. అప్పటికీ ఆగకుండా మరో నాలుగు వాహ నాలను ఢీకొట్టిందని డీసీపీ కృష్ణకాంత్ ఉపాధ్యాయ్ తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరి పిరస్థితి విషమంగా ఉందని చెప్పారు.

శని వారం, 11. 11. 2023
www.samasamajam.in
సమ సమాజం



# ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న వారందరికీ ధన్యవాదాలు




◆పులివెందుల నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష ◆ప్రజాప్రతినిధులు,అధికారులతో ఇడుపులపాయలో సమీక్ష ◆రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

ఇడుపులపాయ, నవంబర్ 10 (సమ సమాజం): పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం.. అలుపెరగకుండా శ్రమిస్తున్న వేముల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు.. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. శుక్రవారం ఉదయం ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవాన్ని ముగించుకుని ఇడుపులపాయ నెమళ్ల పార్కుకు చేరుకున్న జగన్ మోహన్ రెడ్డి.. అక్కడి ప్రేయర్ హాలులో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి.. పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా.. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేచోట కలిసిన ఆనందంతో.. నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.'దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చనిపోయాక.. మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనోధైర్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నాను...' అంటూ.. పులివెందుల సొంత నియోజకవర్గంలోని వేముల మండల ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సవినయంగా తెలియజేశారు. ఈ సందర్భంగా.. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై.. రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్లుప్తంగా వివరించగా... వేముల మండలం పరిధిలో పాడా, ఇతర శాఖల ద్వారా జరుగుతున్న మొత్తం అభివృద్ధి పనుల పురోగతిపై.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం పలువురు నాయకులు.. మండలంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రికి సలహాలు ఇవ్వగా... పలువురు నాయకులు పలు అంశాలపై ముఖ్యమంత్రికి వినతి పత్రాలను అందివ్వడంతో పాటు, నేరుగా ముఖ్యమంత్రికి విన్నవించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ.. నాలుగున్నర సం.కాలంలో వేముల మండల పరిధిలోని రోడ్లు, డ్రైనేజీలు పనులు పూర్తి అయ్యాయని నల్ల చెరువు దగ్గర బ్రిడ్జి పనులు త్వరతిగతిన జరుగుతున్నాయని తెలిపారు. పెర్నపాడు దగ్గర వేర్ హౌస్,ఐటిఐ ,జూనియర్ కాలేజ్ లు నూతనంగా నిర్మించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు.వేములలో తిరునాలగుట్ట బాగా అభివృద్ధి చెందిందనీ,9 సచివాలయాలలో 5 సచివాలయాలు పూర్తి అయ్యాయ్యని మిగతావి అభివృద్ధి దశలో వున్నాయని తెలిపారు.పెంచికల బసిరెడ్డి కాలువ (పివిసి) లో మొక్కలు పెరిగాయని,డిస్ట్రిబ్యూటర్లకు క్లీన్ చేయించాలని,సిమెంట్ లైన్ నిర్మించాలని కోరారు.నల్లచెరువు గ్రామం పరిధి లో 1600 ఎకరాలు వున్నాయని అవి పై తట్టు ప్రాంతం లో వుండడం వలన నీరు అందడం లేదని పివిసి ద్వారా లిఫ్ట్ చేయించాలని కోరారు.మండలంలో 76 సంపులు లలో ఐదు పూర్తి అయ్యాయని మొత్తం అభివృద్ధి చేస్తే 15 వేల ఎకరాలను సాగు నీటిని అనుకూలంగా వుంటుందన్నారు.పెండ్లూరు చెరువు కు కుడి ఎడమ కాలువ లని ఏర్పాటు చేస్తే 1100 ఎకరాలకు అయుకట్టు కిందకి వస్తాయని కోరారు.అలాగే గాలేరు నగరి కెనాల్ నుండి నారాపల్లి చెరువుకు నీటిని లిఫ్ట్ చేస్తే మరికొన్ని ఎకరాలు సాగు చేయొచ్చని తెలిపారు.వేముల సమీపంలో మినరల్స్ ఎక్కువగా వున్నాయని బైరటీస్,లైమ్ స్టోన్ వంటి ఖనిజాలను సంబందించి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి లభిస్తోందని కోరారు.పత్తికి సీజనల్ క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింప జేయాలని,రబీలో మినుములు,పెసర రైతులకు రాయితీలు కల్పించాలని కోరారు.ముఖ్యమంత్రి స్పందిస్తూ..గత ప్రభుత్వ హయాంలో రైతుల ఇన్పుట్ సబ్సిడి,ఇన్సూరెన్స్ పై అతి తక్కువ ఖర్చు చేశారని,ఈ నాలుగున్నర లో రూ.7800 కోట్లు ఖర్చు చేసామని అన్నారు.'వేముల పరిసర ప్రాంత గ్రామాల్లో.. గ్రామస్థులకు, రైతులకు ఎదురయ్యే సమస్యలను పూర్తి వివరాలతో స్వీకరించి.. అందుకు అధికారులు చేపట్టే పరిష్కార మార్గాలు, ఫలితాలు బాధితులకు సంతృప్త స్థాయిలో ఉన్నాయో లేదో.. వారితో నిర్ధారించుకొని.. ముందుకు సాగాలన్నారు. వారికి అందాల్సిన పరిహారం కూడా అందించేలా.. ఈ ప్రక్రియ రానున్న నాలుగు నెలల్లో పూర్తి చేయాలని.. ఇరిగేషన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 'అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.... అందుకు అన్ని వర్గాల ప్రజలు సమ్మతి, సహకారం ఎంతో అవసరం అన్నారు. గ్రామ లోగిళ్ళలోనే.. గ్రామ సచివాలయాల ద్వారా.. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందివ్వడం జరుగుతోందన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే.. ఎక్కడా వివక్షకు తవివ్వకూడదని సూచించారు. పరిపాలన పారదర్శకంగా సాగినపుడే.. ప్రజా వ్యవస్థ పటిష్ఠంగా సాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా.. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి ఎలాంటి తావులేకుండా.. కుల, మత, వర్గ, ప్రాంతాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా అలుపెరగకుండా శ్రమిస్తున్న వైసిపి నాయకులకు, అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం చివరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ నెల 14 నుండి 20 వరకు జరిగే 56 వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపి అవినాష్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయ రెడ్డి, ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జేసీ గణెళిష్ కుమార్,అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి కొగటం వెంకట భయపు రెడ్డి,వేముల మండల ఇంఛార్జి ఎన్ సాంబ శివా రెడ్డి,వేముల మాజీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామ లింగా రెడ్డి,జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ లింగాల ఉషా రాణీ,పొల్యూషన్ బోర్డు ఛైర్మెన్ ఏం.శివ కృష్ణా రెడ్డి,మాజీ జెడ్పిటిసి మోరం రెడ్డి రాజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ

తన అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరిన నాయకుడు నీలం మధు



సంగారెడ్డి, నవంబర్ 10 (సమ సమాజం): పటాన్‌చెరులో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ నాయకుడు నీలం మధు తన అనుచరులతో కలిసి బీఎస్పీలో చేరారు. నీలం మధును హస్తం పార్టీ పటాన్‌చెరు అభ్యర్థిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే బీఫామ్‌ను పెండింగ్‌లో పెట్టింది. అయితే గురువారం రాత్రి ప్రకటించిన చివరి జాబితాలో నీలం మధుకు బదులు కాటా శ్రీనివాస్‌కు టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. బీఎస్పీ టికెట్‌ను ఖరారు చేసుకున్నారు. ఆ పార్టీ తరపున నామినేషన్ కూడా దాఖలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీలోకి ఎవరు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు బయటకు వెళ్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. నారాయణ్‌ఖేడ్ అభ్యర్థిని కూడా పార్టీ అధిష్ఠానం మార్చింది. గతంలో ప్రకటించిన సురేశ్ షెట్కర్ బదులు సంజీవ్ రెడ్డికి టికెట్ కేటాయించింది. ఇక సూర్యాపేటలోనూ పటేల్ రమేశ్ రెడ్డిని కాదని సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. దీంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న రమేశ్ రెడ్డి.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు.

# ఏఈవో మనోజ్‌పై ఏవో శిల్ప కతితో దాడి



యాదాద్రి, నవంబర్ 10 (సమ సమాజం): యాదాద్రి కలెక్టరేట్‌లో కత్తిపోట్ల ఘటన కలకలం సృష్టించింది. ఏఈవో మనోజ్‌పై ఏవో శిల్ప కతితో దాడికి పాల్పడింది. కత్తితో దాడి చేయడంతో మనోజ్‌కు మెడ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ఏఈవో మనోజ్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఏవో శిల్పను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కత్తిపోట్లకు కారణాలు తెలియరాలేదు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# వేములవాడ బిజెపి అభ్యర్థి మార్పు



తుల ఉమ స్థానంలో వికాస్‌రావుకు టిక్కెట్
ఈటెలను కాదని బండికి లొంగిన అధిష్టానం
పలుచోట్ల బిజెపి రెబల్ అభ్యర్థలు నామినేషన్లు

వేములవాడ, నవంబర్ 10 (సమ సమాజం): వేములవాడ బీజేపీలో టికెట్ టెన్షన్ వీడింది. తొలుత ఈటల రాజేందర్ అనుచరురాలు తుల ఉమను అభ్యర్థిగా ప్రకటించింది. అయితే బీజేపీ ఎంపీ బండి సంజయ్ వికాస్ రావుకు టికెట్ కేటాయించాలనడంతో బీజేపీ అధిష్టానం సందిగ్ధంలో పడిపోయింది. మొత్తానికి టెన్షన్ అయితే వీడింది. మాజీ కేంద్రమంత్రి విద్యాసాగర్ రావు కుమారుడు వికాస్ రావు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసారు. ముందు తుల ఉమను బీజేపీ అధిష్టానం అభ్యర్థిగా ప్రకటించి.. చివరి రోజు నిర్ణయాన్ని మార్చుకోవడంతో టెన్షన్ నెలకొంది. ఇప్పటికే ఆ స్థానం నుంచి తుల ఉమ నామినేషన్ కూడా వేసేశారు. అయితే తాజాగా వికాస్‌రావుకు బీజేపీ ఎంపీ బండి సంజయ్ బీఫామ్ ఇవ్వడం గమనార్హం. వికాస్‌రావు టికెట్‌పై బండి సంజయ్ గట్టిగా పట్టుబట్టడంతో అధిష్టానం మార్పు చేయక తప్పలేదు.వేములవాడ బీజేపీ టికెట్ దక్కకపోవడంతో తుల ఉమ కన్నీళ్లు పెట్టుకున్నారు. చివరి నిమిషంలో బీజేపీ అగ్రనాయత్వం అభ్యర్థిని మార్చడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళలకు పార్టీలో గౌరవం లేదని, వేములవాడలో కచ్చితంగా పోటీ చేస్తానని తుల ఉమ స్పష్టం చేశారు. అభ్యర్థిని మార్చినట్లు కనీసం సమాచారం ఇవ్వలేదని తెలిపారు. ఈటెలతో పాటు ఆమె బిజెపిలో చేరారు. గతంలో కరీంనగర్ జడ్పీ ఛైర్‌పర్సన్‌గా పనిచేశారు. మొదట వేములవాడ బీజేపీ అభ్యర్థిగా తుల ఉమ ఉన్నారు. చివరి నిమిషంలో మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కుమారుడికి వేములవాడ బీజేపీ టికెట్ ఇవ్వడంపై తుల ఉమ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీలో మహిళా నేతల కన్నీరు పెట్టుకుంటున్నారు. టికెట్ దక్కకపోవడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. ఈ రోజు నామినేషన్ల స్వీకరణకు చివరిరోజు కావడంతో భారీ సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి నిమిషంలో బీజేపీ అగ్రనాయత్వం అభ్యర్థులను మార్చడంతో బీజేపీలో మహిళా నేతల కన్నీరు పెట్టుకుంటున్నారు. టికెట్ దక్కకపోవడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మెన్న నిర్మల్ రమాదేవి.. నేడు వేములవాడలో తుల ఉమ, కంటోన్మెంట్‌లో రజనీ టికెట్ దక్కకపోవడం ఆవేదన చెందుతున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సీటును గణెళిష్ నారాయణ్‌కు ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తిలో బీజేపీ ఆశావాహులు ఉన్నారు. రాష్ట్ర నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్ లు మోసం చేశారని కన్నీళ్లు పెట్టుకున్నారు. కంటోన్మెంట్ బీజేపీ నేత రామకృష్ణ బ్రోకర్ మాదిరి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుడి జేబులో కిషన్ రెడ్డి, ఎడవ జేబులో లక్ష్మణ్ ఉన్నాడని గణెళిష్ చెప్తున్నాడని, టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు కన్నీళ్లు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన గణెళిష్ నారాయణ్‌కు రాత్రికి రాత్రే బీజేపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. బీజేపీ బహిరంగ సభలకు మైక్ సెట్‌లు పెట్టే రామకృష్ణ అనే బ్రోకర్ వల్లనే ఇదంతా జరిగిందని ఆవేదన చెందుతున్నారు. తమ పార్టీ పెద్దలు కనీసం తమకు చెప్పకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ టికెట్ ఆశించి నేతలు భంగపడ్డారు. చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మార్చడంతో పలుచోట్ల రెబల్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

# ఆసక్తికరంగా సిరిసిల అసెంబ్లీ

- నేను లోకల్ అంటూ కెకె ప్రచారహోరు
- అభివృద్ధి పేరుతో కెటిఆర్ దూకుడు
- కీలకం కానున్న పద్మశాలీల ఓట్లు



రాజన్నసిరిసిల్ల, నవంబర్ 10 (సమ సమాజం): కెసిఆర్ తరవాత సిఎంగా ప్రచారం జరిగిన సిరిసిల్ల నియోజకవర్గం ఇప్పుడు హీట్‌సీట్‌గా మారింది. గతంలో కెటిఆర్ సునాయాసంగా గెలిచిన ఈ సీటు ఇప్పుడు అంత ఈజీ కాదన్న రీతిలో పోటీ సాగుతోంది. ఇక్కడ తనకు ఎదురే లేదన్న రీతిలో సాగిన కెటిఆర్‌కు కాంగ్రెస్, బిజెపిల నుంచి సవాళ్లు వస్తున్నాయి. దీంతోపాటు ప్రచారంలో ఈ అభ్యర్థులు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్ రెడ్డి మరో అడుగు ముందుకేసి తాను లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారు. నిజానికి కెటిఆర్, రాణి రుద్రమదేవి ఇద్దరూ నాన్ లోకల్ కావడంతో ఆయన ఈ ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. కాంగ్రెస్ నుంచి కేకే మహేందర్ రెడ్డి, బీజేపీ నుంచి రాణిరుద్రమరెడ్డి బరిలో నిలిచారు. వీరితోపాటు పద్మశాలి వర్గానికి చెందిన మరో ఇద్దరు ఇండిపెండెంట్లు రంగంలో ఉన్నారు. ఎవరికివారు హోరాహోరీగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. కేటీఆర్ తరఫున ఆయన అనుచరులు, పార్టీ లీడర్లు ప్రచారం చేస్తున్నారు. కెటిఆర్ కూడా అడపాదడపా సమావేశాలు పెటట్‌ఇ ప్రచారం చేస్తున్నారు. ప్రచార సరళిని చూసిన వారు ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యే కేటీఆర్ ఈ ఎన్నికలు అంత ఈజీ కాదని అంచనా వేస్తున్నారు. ఆయనకు బీజేపీ, కాంగ్రెస్ తోపాటు ఇండిపెండెంట్ల నుంచి గట్టి పోటీ ఉంది. సిరిసిల్లలో అతిపెద్ద సామాజిక వర్గమైన పద్మశాలీల నుంచి ఇద్దరు ఇండిపెండెంట్లు పోటీ చేస్తున్నారు. నాలుగుసార్లు కేటీఆర్ అలవోకగా గెలవడానికి పద్మశాలీలే కారణం. ఈసారి వారిలో నుంచే ఇద్దరు పోటీ చేస్తుండడం ఆసక్తి రేపుతోంది. 'మన ఓట్లు మనకే' అనే నినాదంతో వారిద్దరూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో పద్మశాలీల ఓట్లు భారీగా చీలుతాయనే చర్చ నడుస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి కేటీఆర్ కు పద్మశాలీల నుంచి ఓట్లు తగ్గుతాయని చెప్పుకుంటున్నారు. పద్మశాలీలు ఈసారి సిరిసిల్లలో గెలుపోటములను నిర్ణయించనున్నారు. ఇక్కడ వారి ఓట్లే 92 వేలు ఉన్నాయి. అదే వర్గానికి చెందిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ సిరిసిల్ల టికెట్ ఆశించి భంగపడ్డారు. రాణీరుద్రమను ప్రకటించిన వెంటనే పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. పద్మశాలీల ఓట్లన్నీ తనకే పడతాయని ఆశాభావంతో శ్రీనివాస్ ఉన్నారు. సిరిసిల్ల టౌన్ తోపాటు తంగళ్లపల్లి మండంలో ఆయనకు మంచి పట్టుంది. మరో యువనేత, పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన పత్తిపాక సురేశ్ పోటీలో ఉన్నారు. ఇప్పటికే హిందూ సాంస్కృతిక సమితి పేరిట పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. సిరిసిల్ల పద్మశాలీల ఐక్యత కోసం కృషి చేస్తున్నారు. వీరిద్దరి నుంచి కేటీఆర్‌కు గట్టి పోటీ ఉంది. అలాగే కెకె మహేందర్ రెడ్డిపై సానుభూతి పెరిగింది. ఈసారి ఆయనను గెలిపించాలని కొందరు బాహాటంగానే పోరాడుతున్నారు. చేసిన అభివృద్ధే తనని గెలిపిస్తుందని కేటీఆర్ ధీమాగా ఉన్నారు. ప్రచారంలో భాగంగా తాను సిరిసిల్లలో చేసిన అభివృద్ధి పనుల గురించి పదేపదే చెబుతున్నారు. మందు పోయను.. పైసలు పంచను.. చేసిన మంచిని చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రధానంగా సిరిసిల్లకు మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చానని, వర్కర్ టూ ఓనర్ పథకం, అపెరల్ పార్క్, వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ తీసుకొచ్చానని ప్రచారం చేసుకుంటున్నారు. మల్కపేట రిజర్వాయర్, ఎత్తిపోతల ద్వారా ఎగువ మానేరు నింపేందుకు 9వ ప్యాకేజీ పనులు, గంభీరావుపేట నర్మాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, ఆక్వా హబ్, మిడ్ మానేరు లాంటి ప్రాజెక్ట్ ల నిర్మాణం, సిరిసిల్లలో ఏర్పాటు చేసిన 8 పార్కులు, కొత్త చెరువు సుందరీకరణ, హరిదాస్ నగర్ లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్క్ పనులను వివరిస్తున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

కెసిఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం● అవినీతి బిఆర్‌ఎస్‌ను అంతమొందించండి● తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం● కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి● అవినీతి సొమ్ముతో కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారు● మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం● కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్దరామయ్య



కామారెడ్డి, నవంబర్ 10 (సమ సమాజం): తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం..కెసిఆర్‌కు రెండుచోట్లా ఓటమి ఖాయం..అవినీతి బిఆర్‌ఎస్‌ను అంతమొందించండి..తెలంగాణలో కాంగ్రెస్ హామీలను అమలు చేస్తాం కర్నాటకలో ఎలా అమలు చేస్తున్నామో వచ్చి చూడండి..అవినీతి సొమ్ముతో కెసిఆర్ రాజ్యం ఏలుతున్నారు మోడీ ఎన్నిసార్లు వచ్చినా తెలంగాణలో బిజెపి ఖేల్ ఖతం.. అని కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కర్నాటక సిఎం సిద్దరామయ్య అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ కీలకమైన వ్యూహాలను అమలు చేస్తోంది. కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నేడు నామినేషన్ వేయగా, ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిర్వహించింది. ఈ సభకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తమ ఆరు గ్యారంటీలను తక్షణం అమలు చేస్తామని సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. ఇప్పటికే కర్ణాటకలో 5 గ్యారంటీలు అమలవుతున్నాయో లేదో చూడాలని కేసీఆర్‌కు చెప్పారు. కేసీఆర్ కర్ణాటకకు వస్తే దగ్గరుండి చూపిస్తామని అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీ స్కీంలను పక్కాగా అమలు చేస్తున్నామని అన్నారు. బీఆర్ఎస్ కు బీజేపీకి తేడా ఏమీ లేదని, బీఆర్ఎస్.. బీజేపీ బీ టీం అని ఆరోపించారు. తెలంగాణకు మోదీ 100 సార్లు వచ్చినా బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ప్రధాని మోదీ 48 సభలు పెట్టారని, రోడ్ షోల్లో విపరీతంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. అయినా కూడా ప్రధాని మోదీ ప్రచారం చేసిన ప్రతి చోట కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని అన్నారు. ఇన్ని అబద్ధాలు చెప్పే ప్రధానిని తాను ఇంతవరకు చూడలేదని అన్నారు. అబద్ధాలు చెప్పే ప్రధానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. బీసీల వెనుకబాటు తనానికి ప్రధాని మోదీనే కారణమని అన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక పరిస్థితి బాగా దిగజారిందని సిద్ధరామయ్య విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను కామారెడ్డిలో రేవంత్ రెడ్డి చిత్తుగా ఓడిస్తారని సిద్ధరామయ్య అన్నారు. కామారెడ్డితో పాటు, గజ్వేల్ లో కూడా సీఎం కేసీఆర్ ఓడిపోతారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీని తిరస్కరించి కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని అన్నారు. రేవంత్ రెడ్డి కామారెడ్డితో పోటు కొడంగల్ కూడా రెండు చోట్ల గెలుస్తారని అన్నారు. బీసీల 34 రిజర్వేషన్లు 25 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎన్నికల్లో కేసీఆర్ అవినీతి డబ్బును ఖర్చు చేస్తున్నారని సిద్ధరామయ్య ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలని పిలుపు ఇచ్చారు. అవినీతి సొమ్ముతో ఓట్లను కొనేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పనైపోయిందని సిద్ధరామయ్య అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి నాలుగైదు సీట్లు వస్తే అవే చాలా ఎక్కువని ఆయన ఎద్దేవా చేశారు. మోడీ వంద సార్లు వచ్చి ప్రచారం చేసినా బిజెపి అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. మోడీ ఎక్కడ ప్రచారం చేశారో అక్కడే కాంగ్రెస్ ఎక్కువ మెజారిటీ వచ్చిందని పేర్కొన్నారు. మోడీని నమ్ముకున్న కర్నాటక బిజెపి నేతలు ఆ తర్వాత తలపట్టుకున్నారన్నారని తెలిపారు. ప్రధాని మోడీ పచ్చి అబద్దాల కోరు.. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ శుక్రవారం బిసి డిక్లరేషన్ సభ నిర్వహించింది. బిసి డిక్లరేషన్ సభకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కోదండరామ్, సిపిఐ నేత నారాయణ, చాడ వెంకట్ రెడ్డితో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ను ప్రకటించింది. అనంతరం సిద్ధరామయ్యా మాట్లాడుతూ. బిసి సబ్ ఎ÷-లాన్ అమలు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామన్నారు. ప్రతి మండలానికి ఒక గురుకుల పాఠశాల, బిసిల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి సిఎం కెసిఆర్ పై పోటీ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరో చోట కూడా పోటీ చేస్తున్నారు. సిఎం కెసిఆర్ కూడా రెండు చోట్లా పోటీ చేస్తున్నారని వెల్లడించారు. రెండు చోట్లా రేవంత్ రెడ్డి, కెసిఆర్ పై భారీ మెజారిటీతో రేవంత్ రెడ్డి గెలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ ప్రయత్నిస్తున్నారు. సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిందని సిద్ధరామయ్య ఆరోపించారు. కెసిఆర్ ను ఓడించాలని తెలంగాణ ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ఓటుతో కెసిఆర్ ను ఇంటికి పంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. తెంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

# కెటిఆర్ షాడో సిఎంగా అధికారం చెలాయింపు

(మొదటి పేజి తరువాయి) కేటీఆర్ షాడో సీఎం... సిరిసిల్లలో సామంత రాజుల పాలన సాగుతోందన్నారు. చినుకులు పడితే మునిగిపోయే సిరిసిల్ల. ఎంపీ ఎన్నికల్లో మాదిరిగా సిరిసిల్లలో సైలెంట్ ఓటింగ్ తథ్యం. రాణిరుద్రమ గెలుపు ఖాయం.' అని బండి సంజయ్ అన్నారు. రాణిరుద్రమ నిఖార్సయిన తెలంగాణ బిడ్డ అన్నారు. ఆమెను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉద్యోగ, ఉపాధ్యాయులారా... సర్కార్లను మార్చేసిన చరిత్ర మీది అని... కేసీఆర్ అరాచక పాలనకు పాతరేయండి అని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్‌నగర్ సభలో బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే వెంటనే కుప్పకూలు తాయన్నారు. తెలంగాణలో బీజేపీ తొలి గెలుపు సిర్పూర్ దే అని ధీమా వ్యక్తం చేశారు. కోనప్పా... ఇగ చాలప్పా... ఆంధ్రా వెళ్లిపో...' అంటూ బీఆర్ఎస్ అభ్యర్థి కోనేరు కన్నప్పపై బీజేపీ నేత వ్యాఖ్యలు చేశారు. అంబలి, అన్నదానం చేస్తే చేసిన పాపాలు పోతాయా? అని ప్రశ్నించారు. సిర్పూర్ మిల్లులో ఉద్యోగాలియ్యకుండా స్థానికుల పొట్టకొడతావా అంటూ మండిపడ్డారు. చేసిన తప్పులకు రాజీనామా చేసి వెళ్లిపోక మళ్లీ ఓట్లడుగుతావా అని నిలదీశారు. 50 లక్షల నిరుద్యోగుల జీవితాలను నాశనం చేసిన మూర్ఖుడు కేసీఆర్ అని విరుచుకుపడ్డారు. ఉద్యోగాల్లేక ఇంటికి బరువైన యువతను చూసి తల్లిదండ్రులు గుండెపగిలి రోదిస్తున్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు, విద్యార్థుల, మహిళల పక్షాన యుద్ధం చేశానన్నారు. సిర్పూర్ కాగజ్ నగర్‌లో గోండు ఖిల్లాను కబ్జా చేస్తుంటే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. ఎంఐఎం నేతలు రెచ్చిపోతుంటే ఏం చేస్తున్నారని అడిగారు. పాతబస్తీలో సభ పెట్టి దమ్ము చూపిన... సిర్పూర్‌లో మీ సత్తా చాటండని అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు.



# బీజేపి పార్టీకి మరోషాక్

(మొదటి పేజి తరువాయి) సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రగతి భవన్‌లో జరిగినే ఈ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ గులాబీ కం దువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఈఎఫ్‌సీవో డైరెక్టర్ ఎం.దేవేందర్ రెడ్డి, మెదక్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోడెంలా లక్ష్మణ్ యాదవ్, అందే కొండల్ రెడ్డి, జె .వెంకట్ రెడ్డి, టి.రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.




# ఖతార్‌లో ఎనిమిది మంది మరణశిక్షలపై భారత్ అప్పీల్

(మొదటి పేజి తరువాయి) నగరంలోని భారతీయ ఎంబసీ దౌత్యాధికారులకు లభించింది. నిర్బంధంలో ఉన్న మాజీ నావికాధికారులతో మనవాళ్లు మాట్లాడారు. వారికి న్యాయ, దౌత్యపరమైన పూర్తి రక్షణ కలిపించేందుకు భారత ప్రభుత్వం కృషిచేస్తోంది' అని బాగ్చీ అన్నారు. వీరికి మరణశిక్ష ఖరా రుచేస్తూ ఖతర్ కోర్టు అక్టోబర్ 26వ తేదీన తీర్పు ఇవ్వగానే భారత ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రమైనదిగా పరిగణించింది. వారికి విముక్తి కలిపించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన దౌత్య మార్గాలను అన్వేషిస్తోంది. 'అల్ దహ్రా గ్లోబల్ అనే ప్రైవేట్ కంపెనీలో పనిచేసిన వీరిపై ఖతర్ మరణశిక్ష మోపింది. తీర్పు వివరాలు అత్యంత గోప్యమైనవి. వీటిని కేవలం న్యాయ బృం దంతోనే భారత్ పంచుకుంటోంది. తదుపరి చర్యలకు సిద్ధమయ్యాం. ఇప్పటికే అప్పీల్ కూడా చేశాం. బాధితుల కుటుంబాలతో మాట్లాడాం. ఇటీవలే వారి కుటుంబసభ్యులను భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు' అని బాగ్చీ చెప్పారు. అసలు వీరు ఏ విధమైన గూఢచర్యానికి పాల్పడ్డారనే వివరాలను ఇంతవరకు ఖతర్ న్యాయస్థానం బహిరంగంగా వెల్లడించలేదు. కేసులోని సున్నితత్వం దృష్ట్యా ఈ అంశంపై భారత్ తరఫున ఉన్నతాధికారులూ బహిరంగంగా ఏమీ మాట్లాడలేదు.



# కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ ప్రకటన

(మొదటి పేజి తరువాయి) కామారెడ్డి, నవంబర్ 10 (సమ సమాజం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. బీసీ-డీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి మారుస్తామని, నేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. శుక్రవారం కామారెడ్డి లో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. కర్నాటక సీఎం సిద్దరామయ్య, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీతో, టీజేఎస్ చీఫ్ కోదండరామ్, కమ్యూనిస్టు ముఖ్య నేతలతో పాటు పలువురు నాయకులు హాజరైన ఈ సభలో బీసీలకు కీలక హామీలు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ 42 శాతం పెంచుతామని, బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టడంతో పాటు వైన్ షాపులో గౌడ్లకు ప్రస్తుతం ఇస్తున్న 15 రిజర్వేషన్ 25 శాతానికి పెంచుతామని పేర్కొంది. జనగామ జిల్లాను సర్వాయి పాపన్న సర్దార్ పాపన్న పేరు పెడుతామని, ఐదేళ్లలో బీసీల అభివృద్ధి కోసం లక్ష కోట్ల ఖర్చు చేస్తామని, రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తమని హామీ ఇచ్చింది. ప్రతి మండలానికి ఓ బీసీ గురుకులాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బీసీ సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లాకు బీసీ భవన్ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు.బీసీ సబ్ ప్లాన్ ను ప్రవేశపెట్టనున్నట్టుగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి లక్ష కోట్లను ఖర్చు చేయనున్నట్టుగా కాంగ్రెస్ వివరించింది. బీసీ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 10 లక్షల రుణ సౌకర్యం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. చేనేత కార్మికులకు 50 ఏళ్లు దాటితే పెన్షన్ అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మారుస్తామని హస్తం పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో మూడు చోట్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ తెలిపింది.బీసీ డిక్లరేషన్ లోని అంశాలు: స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంపు.బీసీలకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు.ప్రతి మండలంలో బీసీలకు ప్రత్యేక గురుకులాలు. ఐదేళ్లలో బీసీల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు. 50ఏళ్లు దాటిన పద్మశాలీలకు పించన్ సౌకర్యం. మహాత్మ జ్యోతి బాపులే సబ్ ప్లాన్ కింద ప్రతి ఏటా రూ.20వేల కోట్లు. జిల్లా కేంద్రాల్లో బీసీలకు ప్రత్యేక భవనాలను నిర్మాణం. విశ్వకర్మలు, మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు. గద్వాల్, సిరిసిల్ల, నారాయణ్ ఖేడ్ లో పవర్ లూమ్స్ ఏర్పాటు రజకుల కోసం రూ.10 లక్షల సబ్సిడీ. కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు. వెనుకబడిన వర్గాల పిల్లల కోసం రూ.10 లక్షల రుణం సాయం. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ పెంపు వైన్స్ టెండర్లలో గౌడ్స్ రిజర్వేషన్ మరింత పెంపు



# కామారెడ్డి భూములు కొల్లగొట్టే కుట్ర

(మొదటి పేజి తరువాయి) చూస్తోందన్నారు. అంతకుముందు కామారెడ్డి ఆర్వో కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శుక్రవారం నామినేషన్ వేశారు. రేవంత్ రెడ్డి వెంట ఆర్వో కార్యాలయానికి కర్నాటక సిఎం సిద్ధరామయ్య వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ సభను నిర్వహించింది. ఇందులో రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్‌ను కామారెడ్డి ప్రజలు నిర్ణయించ బోతున్నారని, బిఆర్ఎస్‌కు ఇక్కడి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కోసం దేశం ఆసక్తిగా చూస్తోంది. గజ్వేల్ ప్రజలను కేసీఆర్ పదేళ్లపాటు మోసం చేశారు. కామారెడ్డి భూములపై కేసీఆర్ కన్నుపడింది.. అందుకే పోటీ చేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాది ఇదే ఊరని చెప్తున్నారు. కోనాపూర్‌లో నీ తల్లి గారి ఊరే అయితే ఆత్మహత్య చేసుకున్న రైతులను ఎందుకు ఆదుకోలేదదో ఎందుకు చెప్పలేదని నిలదీసారు. కామారెడ్డిని బంగారు తునక చేస్తా అంటున్న నువ్వు గజ్వేల్‌లో ఏం చేసినవో ఎందుకు చెప్పలేదన్నారు. గజ్వేల్ ప్రజలు నీకు అండగా ఉంటే కామారెడ్డికి ఎందుకు వచ్చినట్లని ప్రశ్నించారు. కామారెడ్డిలో మాస్టర్ ప్లాన్‌తో భూములు కొల్లగొట్టడానికి వస్తున్నారని, రైతులు ఇది గుర్తించాలని హెచ్చరించారు. షబ్బీర్ అలీ ఓడినా, గెలిచినా మీ వెంటే ఉన్నారు. గంప గోవర్ధన్ తన సీటు పోయిందని ఏడుస్తున్నారు. రెండుసార్లు సీఎం అయి లక్ష కోట్లు సంపాదించారు. ఆయన మనవడికి మంత్రి పదవి కోసం మరోసారి సీఎం అవుతాడట. కేసీఆర్‌ను బొంద పెట్టాలని కామారెడ్డిలో పోటీ చేస్తున్నానని అన్నారు. షబ్బీర్ అలీ, ఏఐసీసీ ఆదేశాల మేరకు ఇక్కడ నామినేషన్ వేశాను. 40 మంది ఎమ్మెల్యేలను, 12 మంది ఎమ్మెల్సీలను, ఇద్దరు ఎంపీలను కొన్న కేసీఆర్ నాపై ఆరోపణలు చేస్తాడా. ఈ కొనుగోళ్లపై సీబీఐ విచారణకు సిద్ధంగా ఉన్నా.. నువ్వు సిద్ధమా?. సీబీఐ కి లేఖ రాయి.. లేకపోతే కామారెడ్డిలో ముక్కు నేలకు రాయి. కామారెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా అని రేవంత్ రెడ్డి అన్నారు.



# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇండ్లలో రెండో రోజు ఐటీ సోదాలు

(మొదటి పేజి తరువాయి) 10లో ఉన్న రాఘవా ప్రైడ్ ఆఫీస్‌తోపాటు జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 17లో ఉన్న ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో ఉన్న ఇంట్లో పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన కుటుంబ సభ్యుల నుంచి పలు వివరాలు సేకరించారు. గురువారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, లాంకోహిల్స్, రాయదుర్గం, బషీర్‌బాగ్ ప్రాంతాలతోపాటు ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, పాలేరు, స్వగ్రామం కల్లూరులోని నారాయణపురంలో పొంగులేటికి చెందిన కంపెనీలు, బంధువుల ఇండ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలు కీలక పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు, చెన్నైకి చెందిన 200 మందికిపైగా అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నట్టు తెలిసింది. పంచేది ఆ వసూళ్ల డబ్బులేనా ఖమ్మ జిల్లాలోని ఏ ఒక్క బీఆర్ఎస్ అభ్యర్థిని అసెంబ్లీ గేటు కూడా ముట్టుకోనివ్వని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మొదటి నుంచి బీరాలు పలుకుతున్నారు. తన డబ్బుతోపాటు టికెట్లు అమ్ముకొని పీసీసీ అధ్యక్షుడు అక్రమంగా సంపాదించిన డబ్బును కూడా ఉమ్మడి ఖమ్మంలో భారీగా పంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీకి చెందిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వైపు గాలి వీస్తుండటంతో డబ్బులు పంచి గెలువాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం ఖమ్మం చేరుకున్న డబ్బులో పీసీసీ అధ్యక్షుడి సోదరుల పాత్ర ఉన్నట్టు టికెట్లు ఆశించి భంగపడిన బహిష్కృత నేతలు ఆరోపిస్తున్నారు. ఐటీ సిబ్బందిలోని కొందరు కోవర్టుల ద్వారా సోదాల విషయాన్ని ముందుగానే తెలుసుకున్న పొంగులేటి.. అప్రమత్తమైనట్టు తెలిసింది. అక్రమంగా సంపాదించిన డబ్బు తనిఖీల్లో పట్టుబడకుండా ముందే సర్దేసినట్టు తెలుస్తున్నది. అక్రమ డబ్బునంతా తరలించిన తర్వాత.. తనపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతాయని సభల్లో చెప్పాడని, అతను చెప్పిన 17 గంటల్లోపే ఐటీ సోదాలు జరిగాయని, ఇదంతా ఆయన స్క్రిప్ట్ ప్రకారమే జరిగిందని ఖమ్మానికి చెందిన కొందరు నేతలు చెప్తున్నారు.



# బిసిలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టే యత్నం

(మొదటి పేజి తరువాయి) గత పదేళ్లలో బీఆర్ఎస్ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసింది. బీజేపీ స్ఫూర్తితో కాంగ్రెస్ ఈ మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్లుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలు చేయడంలో దిట్ట అని కేటీఆర్ మండిపడ్డారు. గతంలోనూ ఇలాంటి హామీలనే ఇచ్చి ఒక్కటీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. 'ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ చెబుతోంది. అలా చేస్తే మైనారిటీల ప్రత్యేక హోదా పోతుంది. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని చూస్తోంది. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలు. వీరి విషయంలో బీజేపీ, కాంగ్రెస్ ఆటలాడుతున్నాయి.' అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల కులగణనలోకి ముస్లింలను చేరుస్తామని కాంగ్రెస్ డిక్లరేషన్ చెబుతోందని, ఇది ఓ కుట్ర అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ డిక్లరేషన్ ను వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేస్తున్న ఈటల రాజేందర్, కామారెడ్డిలో రేవంత్ రెడ్డి ఇద్దరూ ఓటమి పాలవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి రాష్ట్రంలో బీజేపీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.



# నారాయణ్‌ఖేడ్‌లో అభ్యర్థిని మార్పు చేసిన కాంగ్రెస్

(మొదటి పేజి తరువాయి)అతడి స్థానంలో డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. అంతకుముందు ఖేడ్ అభ్యర్థి మార్పునకు సంబంధించిన ప్రతిపాదనను తెలంగాణ పీసీసీ కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఆ ప్రతిపాదనను పరిశీలించిన పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది.





# ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసుల విచారణకు స్పెషల్ బెంచ్

(మొదటి పేజి తరువాయి) దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం విచారించిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టులు, జిల్లా కోర్టులు, ప్రజాప్ర తినిధులపై నమోదైన కేసులను విచారించేందుకు ఏర్పాటయ్యే స్పెషల్ కోర్టులకు పలు మార్గదర్శ కాలను జారీ చేసింది. ఎంపీలు, ఎమ్మెల్యేలపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల విచారణను త్వర గా పూర్తి చేసేలా పర్యవేక్షించేందుకు హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు సుమోటో కేసులు నమోదు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. పలు స్థానిక అంశాల దృష్ట్యా.. ప్రజా ప్రతినిధులపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను వేగంగా పూర్తిచేసేందుకు దేశవ్యాప్తంగా స్టాండర్డ్, యూనిఫామ్ గైడ్‌లైన్స్‌ను జారీ చేయడం క్లిష్టమైన పక్రియని అభిప్రాయపడింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 227 ప్రకారం.. సబార్డినేట్ న్యాయవ్యవస్థపై పర్యవేక్షణ అధికారం హైకోర్టులకే ఉందని చెప్పింది. ట్రయల్ కోర్టులపై పర్యవేక్ష ణ అధికారం ఉన్న నేపథ్యంలో ఆయా కేసుల్లో వేగవంతమైన విచారణను నిర్ధారించే విషయాన్ని కూడా హైకోర్టులకు వదిలిపెట్టింది. 'చీఫ్ జస్టిస్ (హైకోర్టు) ఆధ్వర్యంలోని ప్రత్యేక బెంచ్ లేదా ప్రత్యేక బెంచ్‌కు సీజే నియమించిన జడ్జిలు.. సుమోటో కేసును విచారించవచ్చు. అవసరమైన విధంగా క్రమం తప్పకుండా కేసులను లిస్ట్ చేయవచ్చు' అని సూచించింది. ఎంపీలు, ఎమ్మెల్యేల కు మరణశిక్ష లేదా జీవిత ఖైదు విధించే కేసులు, ఐదేండ్లు.. అంతకంటే ఎక్కువ కాలం జైలు శిక్ష విధించదగిన కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పింది. 5,175 కేసులు పెండింగ్2022 నవంబర్ 14 నాటికి దేశవ్యాప్తంగా 5,175 కేసులు ప్రజాప్రతినిధులపై పెండింగ్‌లో ఉన్నాయి. 2,116 కేసులు ఐదేండ్లకు పైగా పెండింగ్ లో ఉన్నా యి. ఈ సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవాలి

మహబూబాబాద్,నవంబర్ 10 (సమ సమాజం): అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలువాల్సిన అవసరం ఉందని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం పెద్ద వంగర మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మంత్రికి బతుకమ్మలు, కోలాటాలు, డప్పులతో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# "నాపై పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే మూడు జన్మలు కావాలి : జేసీ ప్రభాకర్ రెడ్డి

అనంతపురం, నవంబర్ 10 (సమ సమాజం): జిల్లా ఎస్పీని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం కలిశారు. అనంతరం జేసీ మీడియాతో మాట్లాడుతూ దీపావళి శుభాకాంక్షలు తెలిపేందుకు మాత్రమే వచ్చానని చెప్పారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం లేదని... తాడేపల్లి రాజ్యాంగం ఉందని వ్యాఖ్యలు చేశారు. "నాపై పెట్టిన కేసులన్నీ పూర్తి కావాలంటే మూడు జన్మలు కావాలి. ఇప్పటికే నాకు 73 ఏళ్ల వయసు ఆ కేసులన్నీ ఎప్పటికీ క్లియర్ అవుతాయి. పుట్లూరు, యల్లనూరు మండలాల్లో భారీగా దొంగ ఓట్లు చేర్చారు. ఆ రెండు మండలాలు తహసిల్దార్లు జాగ్రత్తగా వ్యవహరించాలి. మాకు ఈ ఎన్నికలు చాలా లైఫ్ అండ్ డెత్ లాంటివి. అందుకే చాలా సీరియస్‌గా తీసుకున్నాం.. ఎక్కడ ఏ తప్పిదం జరిగినా ఊరుకోం. ఎన్ని కేసులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ మాత్రం తమ పరిధిలో పనిచేయడం లేదు" అంటూ జేసీ విమర్శలు గుప్పించారు.



Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA, Printed at Panidhar PUBLICATIONS. Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in